# ధనం

**కోనే నాగవెంకట ఆంజనేయులు**




ఉదయం పదకొండు గంటలై ఉంటుంది. నా చేతికి వాచీ లేదు.

"నిరుద్యోగి వెధవాయ్! ఉద్యోగం వచ్చేవరకూ ప్రతీక్షణం లెక్క వేసుకుంటూనే ఉండాలి దాని వలన టైం ఎంతయిందీ తెలిసిపోతూనే ఉంటుంది. కనుక నీకు వాచీ అనవసరం ఉద్యోగం వచ్చేవరకూ."

ఇది మా నాన్నగారి ఉవాచ–

పెద్దల మాటలు చద్దికూటి మూటలు కనుక నేను వాచీ కావాలని పేచీ పెట్టలేదు. ఆ తరువాత–

"ఎంప్లాయిమెంట్ ఆఫీసు"లో కార్డు రెన్యూ చేయించుకుని సిరిపురం జంక్షన్‌లో నిలబడ్డాను బస్సుకోసం. ఇంకా ఏడెనిమిది మంది ఉన్నారు స్టాపులో బస్సుకోసం ఎదురు చూస్తూ.

పది నిముషాల వెయిటింగు తరువాత పదిహేడో నెంబరు బస్సు వచ్చి ఆగింది స్టాపులో. వరవాలేదు! నా క్కావలసిన బస్సే వచ్చింది. ఇంటి వరకూ వెళ్ళిపోవచ్చు మరో బస్సు మారకుండా. పావలా లాభం ఈ బిజినెస్‌లో. ఆర్థికశాస్త్రంఅనుక్షణంజ్ఞాపకం ఉంటుంది ప్రతివారికి ఉద్యోగం దొరికేవరకు.

అటు ఆఫీస్ టైమూ, యిటు స్కూలు టైమూ కాకపోవడంతో బస్సు చాలావరకూ ఖాళీగానే ఉంది.

ఖాళీగా ఉన్న సీటులో కూర్చున్నాను. వలభై పైసలిచ్చి పాత పోస్టాఫీస్‌కి టిక్కెట్ తీసుకున్నాను.

నా ముందు సీట్లోని వ్యక్తులిద్దరూ టిక్కెట్స్ నేను తీస్తానంటే, నేను తీస్తానంటూ కీచులాడుకుంటున్నారు. చివరికి గెలిచిన వ్యక్తి టిక్కెట్స్ తీశాడు.

వాళ్ళిద్దరూ నా దృష్టి నాకర్షించారు. ఈ సంఘటనతో, వాళ్ళిద్దరినే గమనిస్తూ కూర్చున్నాను.

వాళ్ళ ఆప్యాయత చూస్తుంటే చాలా కాలం తరువాతకలుసుకున్న ప్రాణమిత్రులేమో ననిపించింది. అది నిజమేనని నాకు వినబడుతున్న వాళ్ళ మాటలు రుజువు చేస్తున్నాయి. ఒకరిభుజంమీద మరొకరు చేతులువేసి ఎంతో ఆప్యాయంగా మాట్లాడుకుంటున్నారు. వాళ్ళ ఆప్యాయత చూస్తుంటే నాకు ఆనందంతో పాటు కొంత ఈర్ష్య కూడా కలిగింది– నాకు అటువంటి మిత్రుడు ఒక్కడైనా లేనందుకు.

స్టాపులు తరిగిపోతున్నకొద్దీ బస్సులో జనం కూడా తగ్గిపోసాగారు.

కురుపాం మార్కెట్‌స్టాప్‌లో బస్సుదిగిపోయారు ప్రాణమిత్రులిద్దరూ.

యింకవున్నది రెండేస్టాపులవడంవలన బస్సెక్కలేదెవరూ అక్కడ. మరో అయిదారుగురు మాత్రమేఉన్నారు బస్సులో అక్కడక్కడా కూర్చుని. కండక్టర్ కూడా తన సీట్లో కూర్చునిపోయాడు టిక్కెట్స్ పరిశీలించుకుంటూ.

తరువాతిస్టాపులో యిద్దరు దిగిపోయారు.

బస్సు పాతపోస్టాఫీస్‌ని సమీపిస్తుండగా లేచినించున్నాను. అప్రయత్నంగా నా కళ్ళు ముందుసీటుమీద పడ్డాయి.

పర్సు!

దీర్ఘవ్యాధులకు ఉత్తమవైద్యం

దురభ్యాసములకు లోనై, దాంపత్యసౌఖ్యం పొందలేనివారికి హెర్నియా, చర్మవ్యాధులకు పోష్టుద్వారా పరిశీలనం(బుడ్డ) ఇస్నోఫిలియా ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయ(గ్యాస్ట్రిక్)మూత్ర,స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి

డా॥ దేవర

5/1 బ్రాడీపేట, గుంటూరు. A.P.



6 వ క్లాసు ప్రవేశ పరీక్షలకు **VJS** సిండికేటువారి మోడల్ టెస్టు పేపర్లు అన్ని సబ్జక్టులకు జవాబులతో (తెలుగు మీడియం) క్రొత్త సిలబస్ ననుసరించి తయారైనవి. వెల రూ. 4-00 మరియు **VJS** సిండికేట్ వారి **X** క్లాసు Question Bank సెప్టెంబర్ పరీక్షల వారికి N.S. రూ. 1-50, P.S. రూ. 1—50, S.S. రూ. 3-00. M.O. పంపినవారికి మా డీలరు పోస్టు ద్వారా పంపగలరు. మా డీలరు :

శ్రీ దుర్గా బుక్ డిపో,

మెయిన్ బజార్, విజయవాడ- 520 001.



వరముల బలహీనత, గుప్తరోగములకు

ఉత్తమ చికిత్స!



పెండ్లికి ముందు, పెండ్లి తర్వాత సంప్రదించండి.

**Dr. Z. H. ROY**
(Govt Regd)
**Dr. K. Kesava Rao,** (Govt Regd)

ఆసియా క్లినిక్

ఆర్.టి.సి. క్రాస్‌రోడ్

సంధ్య టాకీస్ ఎదుట,

హైదరాబాద్ — 500020.

కృష్ణాటాకీస్ వద్ద, కడప—1.


# ధనం

సీటుమీదుందో ఎర్రని పర్సు!

కొత్తదిగా ఉంది. రెండుమూడు రోజులై ఉంటుంది పర్సుకొని. కొత్త మెరుపు రవ్వంతయినా తగ్గలేదు.

చుట్టూ చూశాను.

ఎవ్వరూ నావంక చూడడంలేదు. అందరూ దిగిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. చటుక్కున పర్సందుకుని జేబులోవేసుకున్నాను. బరువుగా వుంది.

బస్సు ఆగినవెంటనే దిగిపోయాను అందరితోపాటు.

యింటివైపు నడక సాగిస్తూ ఆలోచించ సాగాను.

నా ముందు సీట్లో కూర్చున్న 'ప్రాణమితుల' లో ఒకరిదై వుంటుంది ఆ పర్సు నిస్సందేహంగా. ముందునుండీ వాళ్ళనే గమనిస్తుండడంవలన వాళ్ళ ముఖాలు నేనుగుర్తుపట్టగలను. కాని ఆ యిద్దరిలో ఎవరిది పర్సు? ఇద్దరిలో ఏ ఒక్కరిని కలుసుకున్నా ఆ పర్సు స్వంతదారునకు చేర్చవచ్చు. కాని ఈ మహానగరంలో ఎక్కడ పట్టుకోవడం వాళ్ళని?

పోలీస్ స్టేషన్‌లోగాని, బస్సు కండక్టరికి గానీ యిచ్చి లాభంలేదు. వాళ్ళకు చేరవేస్తారని!

చటుక్కున ఓ ఆలోచన వచ్చింది.

అవును!

పర్సులో అడ్రస్ ఉండవచ్చు పర్సు గలతనిది.

జేబులోంచి పర్సు పైకితీసి జిప్‌లాగాను. కొత్తనోట్లున్నాయి లోపల. పది రూపాయల నోట్లనుకుంటూ పైకి లాగాను.

కాదు! పది రూపాయల నోట్లు కావవి వందరూపాయల నోట్లు.

లెక్కపెట్టాను.

ఎనిమిది.

ఎనిమిది వందరూపాయల నోట్లు. చిల్లర నాణాలూ ఉన్నాయి పర్సులో.

ఒక రెండు రూపాయల నోటు మడతలో చిన్న కాగితం ముక్క కనబడింది.

చిన్నడైరీలోంచి చింపబడిన కాగితం అది. అడ్రస్ ఉంది దానిలో.

హమ్మయ్యా! పరవాలేదు! పర్సు స్వంతదారునకు చేర్చవచ్చు. తృప్తిగా నిట్టూర్చి అడ్రస్ పరిశీలించాను.


బి సుధాకర్, డోర్ నెంబర్ 17-3-741 ద్వారకా నగర్, విశాఖపట్నం 4.

మర్నాడు సాయంత్రం ద్వారకానగర్ బయలుదేరాను సుధాకర్ యిల్లు వెతుక్కుంటూ. అడ్రస్ కనుక్కోవడం కష్టం కాలేదు. ఇంటిముందు నేమ్‌బోర్డు కూడా ఉంది.

కాలింగ్ బెల్ నొక్కాను.

మూడోసారి నొక్కిన తరువాత తలుపు తెరుచుకుంది.

అతనే...నిన్న బస్సులో నా ముందుసీట్లో కూర్చున్న వ్యక్తులలో ఒకవ్యక్తి. నావంక ప్రశ్నార్థకంగా చూశాడు.



"మీరు ... మీరు సుధాకర్ కదూ" అనడిగాను.

"అవును. రండి లోపలికి" అన్నాడతను ప్రక్కకి తప్పుకుంటూ.

లోపలికి నడిచాను.

"కూర్చోండి" అన్నాడు సుధాకర్ సోఫా చూపిస్తూ.

కూర్చున్నాను.

చక్కగా, పొందికగా అమర్చుకున్న డ్రాయింగ్‌రూమ్ అది.

"క్షమించండి నేను మిమ్మల్ని గుర్తుపట్టలేకపోతున్నాను" జంకుతున్నట్లుగా అన్నాడు సుధాకర్.

"అవునండి. నేను మీకు పూర్తిగా అపరిచితుడినే" అన్నాను నవ్వుతూ

"మరి... ...?" అన్నాడు అర్థంకాక.

జేబులోంచి పర్సు తీసి టీపాయ్ మీద పెట్టాను

అర్థంకానట్లు చూశాడు సుధాకర్ నా వైపు.

నవ్వాను.

"గుర్తుపట్టలేదా మీ పర్సును ?" అన్నాను.

"ఆ ... అవును ... నాదే! ... ఎక్కడ దొరికింది మీకిది ?" అనడిగాడు ఆత్రతగా.

"నిన్న మీరూ, మీ మిత్రుడూ సెవన్‌టీన్ బస్ ఎక్కారు కదూ ?"

"అవును."

"ఆ బస్సులో మీ వెనక సీట్లోనే నున్నాను మీరిద్దరూ కురుపాంమార్కెట్ స్టాప్‌లో దిగిపోయారు. నేను తరువాతి స్టేజీలో దిగుతుంటే మీ సీట్లో కనబడింది పర్సు పర్స్‌లో మీ అడ్రస్ ఉండడం మంచిదయింది" చెప్పేను.

"చాలా థాంక్సండీ. పాపం చాలా శ్రమ యిచ్చాను మీకు!!" నొచ్చుకుంటున్నట్లుగా అన్నాడు సుధాకర్.

"శ్రమ ఏముందండీ యిందులో? లెఖ్ఖ పెట్టుకోండి డబ్బు సరిగ్గా వుందో లేదో" అన్నాను పర్సు అతనికి అందిస్తూ.

"భలేవారే! లెక్కపెట్టుకుని మిమ్మల్ని అవమానించమంటారా?" అన్నాడు సుధాకర్.

నాకు ఆనందం కలిగింది అతని విశాల హృదయానికి.

"వెళ్ళొస్తానండీ" అన్నాను లేస్తూ.

"అరెరె! అప్పుడే వెళ్ళిపోతారా, కనీసం కాఫీ అయినా తీసుకోకుండా" అన్నాడు సుధాకర్!

"అబ్బే! ఫరవాలేదండీ. త్రాగే వచ్చాను" అని సెలవు తీసుకుని బయటికి వచ్చేశాను.

ఇది జరిగి నెల రోజులయింది –

ఈ సంఘటన నేను దాదాపు మరిచిపోయాను.

ఆ రోజు 'శరత్ థియేటర్'కు ఏదో సినిమాకని వెళ్ళాను.

ఇంకా టిక్కెట్స్ యివ్వడం లేదు.

స్కూటర్ స్టాండ్ దగ్గర సుధాకర్ కనిపించాడు.

పలకరిద్దామని బయలుదేరాను అతనివైపు.

నేనతన్ని చేరకముందే ఎవరో సుధాకర్‌ని సమీపించారు

## పరిహారం

మనసూ, మమతాలేని
కళ్ళూ కాళ్ళూ
నేరం చేస్తుంటే
చెవులు మాత్రం ఉన్న
న్యాయ స్థానం
శిక్ష విధిస్తుంది;
నేరానికి సంకెళ్ళేయాల్సిన
లాఠీ
నేత్రాలనే లూఠీ చేస్తుంది.
ప్రగతి శీలక ప్రజాస్వామ్యంలో
పేకిన కన్నుకు పరిహారం
పది వేలు
మిగిలిన కన్నుకు ఆహారం
మొసలి కన్నీళ్ళు.

—యం. జ్ఞానసుందర్రావ్

అతనెవరో కాదు! ఆ రోజు బస్సులో కనిపించిన రెండో వ్యక్తి. సుధాకర్ ప్రాణ మిత్రుడు.

సుధాకర్ అతన్నిచూసి కౌగలించుకున్నంత పని చేశాడు! వాళ్ళమధ్య పానకంలో పుడకలా, రామాయణంలో పిడకలా నే నెందుకని యివతలే ఉండిపోయాను.

"ఆరోజు ఇంటికి వస్తానని చెప్పి అడ్రస్ తీసుకుని రాకుండా మోసం చేశావు కదూ?" అన్నాడు నిష్ఠూరంగా సుధాకర్ అతనితో.

"సారీరా సుధా! మీ యింటికి రావాలనే ఆ రోజు నీ అడ్రస్ అడిగి తీసుకున్నాను. కాని జరిగిందేమిటో తెలిస్తే నువ్విలా అనవు" అన్నాడు ఆ వ్యక్తి.

వాళ్ల మాటలు నాకు వినబడుతూనే ఉన్నాయి.

"ఏం జరిగిందేం ?"

"ఆ రోజున కురుపాం మార్కెట్ దగ్గర మనిద్దరం విడిపోయినతరువాత మా బాబాయ్ కొడుకు కనిపిస్తే వాడి స్కూటర్ మీద యింటికి వెళ్ళిపోయాను. యింటికివెళ్ళి చూసుకుంటే జేబులో పర్సు లేదు. అందులోనే నీ అడ్రస్ కూడా ఉంది. ఆరోజేఅందుకున్న నా నెల జీతమంతా అందులోనే ఉంది. ఆ రోజు నాన్నగారితో ఎన్నితిట్లు తిన్నానో తెలుసా ?" చెప్తున్నాడు ఆ వ్యక్తి.

తల తిరిగిపోతోంది నాకు. జరిగిందేమిటో నాకు అర్థమైపోతూనేఉంది. సుధాకర్ యివ్వడాపర్సు అతనికిచ్చేస్తాడని ఊహిస్తున్నాను.

సుధాకర్ ఏం చేస్తాడోనని ఊపిరి బిగపట్టాను.

"అరె! ఇంతపని జరిగిందీ నెల జీతమంతా పోయినట్లేనా ?" దిగులు నిండిన గొంతుతో అన్నాడు సుధాకర్.

నా కింకేమీ వినబడడంలేదు.

నా ఒళ్ళు మండిపోతోంది.

పీకలదాకా కోపం వచ్చింది.

జరిగింది చెప్పడేం రాస్కెల్ ?

వెళ్ళి వెంటనే అతనితో జరిగిందంతా చెప్పేస్తే ?

యిందులో నా తప్పేంత ?

ఏం చెయ్యాలిప్పుడు ?

ఏదైనా చెయ్యగలనా ?

జరిగింది అతనికి చెప్పేస్తే వాళ్ళ స్నేహం ఏమవుతుంది ?

అసలు సుధాకర్ నిజమైన స్నేహితుడేనా?

నా బుర్ర వేడెక్కిపోతోంది

చటుక్కున ఓ ఆలోచన వచ్చింది.

అవును. అలా చేస్తే సుధాకర్ ఘోరంగా సిగ్గుపడతాడు తనలో తనే!

వెంటనే అమలు జరిపాను.

వాళ్ళ దగ్గరకు వెళ్ళాను.

"హలో సుధాకర్! అంతా విన్నాను ఫ్రెండ్. జరిగిందానికిచాలా బాధపడుతున్నాను" అన్నాను అతనివైపు సూటిగా చూస్తూ.

అదిరిపడి నావంక చూశాడు సుధాకర్.

అతని ముఖంలో నెత్తురుచుక్క లేదు. అవమాన భారంతో తల దించుకున్నాడు.

నే నక్కడనుంచి వచ్చేశాను వెంటనే.

అది అతనికి తగిన శిక్ష అవునో కాదో నాకు తెలియదు.